రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ప్రకాశం



జిల్లా వార్తలు


ఆదివారం | 5-4-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 635 పేజీలు: 2 వెల : రూ.7

# ఏపీలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు

* వరాహలక్ష్మీ నారసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి
* పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా.నూకసాని బాలాజీ
* అధికారులతో కలిసి నారసింహ క్షేత్రం పరిశీలన







సింగరాయకొండ, ఏప్రిల్ 4(జాతీయ వార్త):దక్షిణ సింహాచలంగా ప్రాచుర్యం పొందిన వరాహ లక్ష్మీ నారసింహ దేవాలయాన్ని పర్యాటక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం తగిన ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ డా.నూకసాని బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన భారత పర్యాటక శాఖ విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ సి గంగాధర్, గోవా మహారాష్ట్ర ఆర్కిటెక్ రవిశంకర్, పర్యాటక శాఖ సీనియర్ ఇంజనీర్ సిబ్బందితో ఆయన లక్ష్మి నారసింహ క్షేత్రాన్ని సందర్శించారు. భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పర్యాటక అభివృద్ధికి చర్యలు చేపట్టిందని దానిలో భాగంగా సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండలో ప్రసిద్ధి చెందిన యోగానంద లక్ష్మి నారసింహ స్వామి ఆలయం అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు, చేపట్టాల్సిన పనులు, స్థల పురాణం, భూమి హక్కులు గురించి అధికారులతో చర్చించారు. యోగానంద లక్ష్మి నారసింహ స్వామి ఆలయం ఎదుట ప్రాకారం పెంపు, మెట్లు, ఆర్చ్, గాలి గోపురం, కొండమీదికి పోవు మార్గం పెంపు, స్వామివారి పుష్కరిణీ భవనం అభివృద్ధి, గిరి ప్రదక్షిణ మార్గం, దేవుడి బాట అభివృద్ధి, కొండపై ప్రత్యేక భోజన శాల, యాగ శాల, ఇతర అవసరాల గురించి అధికారులతో చర్చించారు. భూమి యాజమాన్య హక్కులు, నిర్మాణాలు, వసతులకు సంబంధించిన ప్రతిపాదనలు, పర్యాటక అభివృద్ధి శాఖ కి దేవస్థానం వైపు నుండి ప్రతిపాదనలు పంపాలని డా నూకసాని బాలాజీ ధార్మిక మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు,దేవాదాయ శాఖ అధికారి కృష్ణవేణి సూచించారు. దేవస్థానం వైపు నుండి ప్రతిపాదనలు విన్నపం అందిన వెంటనే కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ కి కేంద్ర ప్రభుత్వానికి పంపి ఆమోదం పొందుతామని బాలాజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట తిరుపతి ప్రాంతీయ పర్యాటక ఇంజనీర్, సిబ్బంది, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, కార్యనిర్వహణ అధికారి కృష్ణ వేణి ,దేవాదాయ శాఖ సిబ్బంది, అర్చకులు, స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

# దేశానికే తలమానికంగా అమరావతి నిర్మాణం

* రాజధానికి పార్లమెంట్ ఆమోదం.. ప్రజావిజయం * ఎమ్మెల్యే ఇంటూరి * నేతలతో కలిసి కొవ్వొత్తులు వెలిగించిన ఎమ్మెల్యే



**కందుకూరు, ఏప్రిల్4 (జాతీయ వార్త):** ప్రజారాజధాని అమరావతికి పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదం తెలిపి, చట్టబద్ధత కల్పించడం పట్ల రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు... శనివారం రాత్రి పలువురు నేతలతో కలిసి ఆయన కొవ్వొత్తులు వెలిగించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరావతిని అడ్డుకోవడానికి జగన్ అండ్ కో ఎన్నెన్ని కుట్రలు చేశారో ప్రజలు మరిచిపోలేదన్నారు. రైతులను కొట్టించడం, ముఖ్యంగా మహిళలను హింసించిన విధానం చూసి రాష్ట్ర ప్రజలంతా కన్నీళ్లు పెట్టుకున్నారని గుర్తు చేశారు. మూడు రాజధానుల పేరుతో 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల జీవితాలతో ఆటలాడారన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ... న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేసినప్పుడు ప్రజలంతా వెంట నడిచిన విషయాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తు చేశారు. కందుకూరు నియోజకవర్గం కదిలివచ్చి రైతులకు సంఘీభావం తెలిపిందన్నారు. రైతుల పోరాటం ఫలించి, అమరావతికి చట్టబద్ధత కలిగిందని, చివరకు న్యాయమే గెలిచిందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుదల, కేంద్ర ప్రభుత్వం సహకారంతో అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే రోజుల్లో దేశానికే ఆదర్శంగా మారేలా రాజధానిని చంద్రబాబు నాయుడు గారు తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. జగన్ సహా ఎవరు కూడా, అమరావతిని ఎప్పటికీ ఏమీ చేయలేరని నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కందుకూరు మండలం టీడీపీ మాజీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు బత్తిన మాల్యాద్రి, గొర్రెపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లపాడు ప్రాజెక్టుకు సిబ్బంది కొరత

* 34 మందికి ఇద్దరే
* సిబ్బంది నియామకంలో తాత్సారం * ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు


2లో

# బీఆర్ నాయుడును చైర్మన్ పదవి నుంచి తొలగించాలి

* వైసీపీ నాయకులు
* కందుకూరులో భారీ ర్యాలీ




**కందుకూరు, ఏప్రిల్ 4 (జాతీయ వార్త):** తిరుమల పవిత్రతను కాపాడే దిశగా బి.ఆర్ నాయుడుని వెంటనే చైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం కందుకూరు పట్టణంలోని జనార్దనస్వామి గుడిలో ప్రత్యేక పూజలను వైఎస్ఆర్సిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల పవిత్రత విషయములో చంద్రబాబు చేసిన చేస్తున్న ద్రోహం అంతా ఇంతా కాదని ఉద్దేశపూర్వకంగానే తిరుమల పవిత్రతను మంటగలిపేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం లాంటి పవిత్రమైన క్షేత్రం పాలక మండల చైర్మన్‌గా బి.ఆర్ నాయుడు ఉండి పరాయి మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తితో చంద్రబాబు నాయుడు వెంటబెట్టుకుని తిరుగుతున్నారు. ఇలాంటి వాళ్లు ఆలయ పవిత్రత గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. బి.ఆర్ నాయుడుని చంద్రబాబు కాపాడడం హేయమైన చర్య అని విమర్శించారు. ఎన్ని విమర్శలు, ఆరోపణలు వచ్చినా కళంకితుడైన బి. ఆర్ నాయుడుని చంద్రబాబు వెనకేసుకు రావడం అత్యంత దారుణమన్నారు. బి.ఆర్ నాయుడు వీడియోలు వైరల్ అయిన ఇన్ని రోజులు గడిచినా ఆయనపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు పైగా తిరుమలలో యధేచ్ఛగా దైవిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అపచారాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, జిల్లా జాయింట్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బిల్లా రమణయ్య, జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, రాష్ట్ర ఇంటలెక్చువల్ సెక్రెటరీ రావుల గోపాల్, రాష్ట్ర కల్చరల్ వింగ్ అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, కందుకూరు నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షులు పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ గేరా మనోహర్, జిల్లా సెక్రెటరీ చీమల రాజా, జిల్లా మున్సిపల్ రింగ్ సెక్రెటరీ నగల్ల నారయ్య, పట్టణ ఉపాధ్యక్షులు తలపనేని గోపి, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ చనమాల కోటేశ్వరరావు, చింతలపూడి సురేష్, ఉప్పుటూరి నాగేశ్వరరావు, అప్పనబోయిన రాజేష్, షేక్ రెహమాన్, షేక్ రహీం, కొచ్చర్ల మాల్యాద్రి, శ్రీరామ్ కుమారస్వామి, పెయ్యల రమణయ్య, కందుకూరు శ్రీనివాస దీక్షితులు, నెల్లూరు జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దొడ్డం రెడ్డి మదన్మోహన్ రెడ్డి, దగ్గు మాటి కళ్యాణ్, సుందర్ రావు, హరిబాబు, షేక్ ఆదామ్బి, వరలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

ప్రకాశం



## గడ్డం నవీన్‌కు మాజీ ఎమ్మెల్యే శివరాం పరామర్శ

**ఉలవపాడు, ఏప్రిల్ 4 (జాతీయ వార్త):** తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం నవీన్‌కు కిడ్నీలో రాళ్లు ఏర్పడడంతో ఒంగోలులోని వెంకటరమణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శస్త్రచికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం ఒంగోలులోని 60 అడుగుల రోడ్డులో గల నవీన్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శివరాం వెంట నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్ చంద్ర, కందుకూరు నియోజకవర్గం తెలుగురైతు కమిటీ మీడియా కో - ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు తదితరులు ఉన్నారు.

## హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ తనిఖీ




**గుడ్లూరు, ఏప్రిల్ 4 (జాతీయ వార్త):** మండల కేంద్రంలోని శ్రీ వినాయక గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం, గోడౌన్, మండలంలోని నేషనల్ హైవే ప్రక్కన ఉన్న పలు పెట్రోల్ బంక్‌లను, హోటల్స్‌ను కందుకూరు ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ యస్ విజయ్ భాస్కర్ తనిఖీ చేశారు. కమర్షియలు సిలిండర్ లు మాత్రమే హోటల్స్‌లో వాడాలని, డొమెస్టిక్ సిలిండర్లు వాడరాదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెట్రోల్ బంక్‌లు, గ్యాస్ ఏజెన్సీలు నిర్వహించాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిల్లా మార్పుతో రైతులకు ట్యాంపరింగ్ కష్టాలు

**గుడ్లూరు, ఏప్రిల్4 (జాతీయ వార్త):** గుడ్లూరు మండల పరిధిలోని రైతన్నలకు జిల్లా మార్పుతో ట్యాంపరింగ్ కష్టాలు ప్రారంభమయ్యాయి. మండలంలోని కొంతమంది రైతులు తమ ఖాతాదారు పాస్ పుస్తకాల్లో ఉన్న సర్వే నెంబర్లు కొన్ని సర్వే నెంబర్లు మిస్సయి వన్-బి అడంగుల్లో ప్రదర్శితం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లాలో మొదట ఉన్న పట్టాదారు పాసు పుస్తకంలో ఉన్న నెంబర్లు అన్ని వన్ బి అడంగుల్లో సక్రమంగా ఉండేవని, ఆ తర్వాత నెల్లూరు జిల్లాకు జిల్లాను మార్చడం వల్ల రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడు మరల నెల్లూరు జిల్లా నుంచి రెవెన్యూ శాఖను ప్రకాశం జిల్లాకు మార్చడంతో మళ్లీ రైతన్నలకు రెవెన్యూ కష్టాలు మొదలయ్యాయని విచారం వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల నుంచి తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు అందుబాటులో ఉండటం లేదని తెలిపారు. శనివారం కూడా తాసిల్దార్ కార్యాలయంలో 11 గంటల అవుతున్నప్పటికీ ఒక్క అధికారి కూడా రాకపోవడం విశేషం. కార్యాలయంలో ఉన్న ఫోర్త్ కేడర్ సిబ్బందిని వివరణ కోరగా అమ్మవారిపాలెంలో రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో తాసిల్దారు, ఇతర కార్యాలయ సిబ్బంది వెళ్లారన్నారు. ఇప్పటికే ప్రకాశం జిల్లాకి మారటం వల్ల రైతన్నలకు తమ ఖాతాదారు పాసుపుస్తకాలులో ఉన్న కొన్ని సర్వే నెంబర్లు ట్యాంపరింగ్ గురై ఆవేదన చెందుతున్నారు. దీనితో రైతులకు క్రాఫ్ లోను, ఇతర ఇతర లోన్లు తీసుకోవడం కోసం ఇబ్బందులు తలెత్తాయి. ఈ సమస్య త్వరగా తీరితే తమ పనులు పూర్తవుతాయని అధికారుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.

## రాళ్లపాడు ప్రాజెక్టుకు సిబ్బంది కొరత

**✻ 34 మందికి ఇద్దరే ✻ సిబ్బంది నియామకంలో తాత్సారం ✻ ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు**

**లింగసముద్రం, ఏప్రిల్4 (జాతీయ వార్త):** కందుకూరు నియోజకవర్గానికి జీవనాడిగా ఉన్న రాళ్లపాడు ప్రాజెక్టును ఏళ్ల తరబడి సిబ్బంది కొరత వేధిస్తోంది. రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద 34 మంది సిబ్బంది ఉండాలి. కానీ ప్రస్తుతం ఇద్దరు మాత్రమే ఉన్నారంటే ప్రాజెక్టు వద్ద సిబ్బంది కొరత ఏ స్థాయిలో ఉందో దీనిని బట్టి తెలుస్తుంది. పదిమంది అసిస్టెంట్ ఇంజ నీర్లు, 14 మంది లక్కర్లు, ఇద్దరు ఎలక్ట్రిషన్లు, ఇద్దరు ఫిట్టర్లు, పదిమంది హెల్పర్లు, ముగ్గురు వాచ్ మెన్లు, ఒక సూపర్వైజర్, ముగ్గురు వర్క్ ఇన్స్పెక్టర్లు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ప్రాజెక్టు వద్ద ఒక ఈఈ, ఇద్దరు డిఏలు, ఒక అటెండర్ మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. 34 మంది సిబ్బందికి గాను ఇద్దరు మాత్రమే పని సిబ్బంది కొరత వల్ల ఆయకట్టు రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రాజెక్టు వద్ద ఉండాల్సిన సిబ్బంది సంఖ్య క్రమేపి తగ్గిపోతున్న ఉన్నతాధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై..

# వైసీపీ నీచరాజకీయం

**✻ తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**కందుకూరు, ఏప్రిల్4 (జాతీయ వార్త):** నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో వైసిపి విష ప్రచారం చేస్తోంది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ అర్థం తెలియని సన్నాసులు లాగా ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మండిపడ్డారు. రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరగకుండా అడ్డుకోవడం, రాజకీయం చేయటమే జగన్మోహన్ రెడ్డి పనిగా పెట్టుకున్నారన్నారు. సుమారు 290 కోట్లతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి జరిగిందని, ఆధునిక మౌలిక వసతులన్నీ ఏర్పాటయ్యాయని తెలిపారు. 1250 చేపల బోట్లను సురక్షితంగా నిలుపుకోవచ్చని చెప్పారు. ప్రతి ఏటా 41 వేల టన్నుల చేపలు దిగుబడిచేసే అవకాశం ఉందన్నారు. తద్వారా 25 వేల మత్స్యకార కుటుంబాల జీవితాల్లో గొప్ప మార్పు వస్తుందని తెలిపారు. జువ్వలదిన్నెలో



అటానమస్ మారిటైం షిప్ యార్డ్ ఏర్పాటు కాబోతోందని, ఇది దేశంలోనే మొట్టమొదటిదని చెప్పారు. అలాగే సిస్టమ్స్ డెవలప్మెంట్ సెంటర్ కూడా రాబోతోందని, సముద్ర సాంకేతిక సామర్థ్యాలను అభివృద్ధి చేసేందుకు 45 కోట్ల పెట్టుబడితో మరో 1000 మందికి ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. జువ్వలదిన్నెలో ఇంత పెద్ద పరిశ్రమ వస్తుంటే వైసీపీకి కడుపుమంటగా ఉంది. వారి ఐదేళ్ల పాలనలో ఒక్క హార్బర్ నిర్మాణాన్ని పూర్తి చేయలేదు, సరికదా ఒక్క పోర్టును కూడా వినియోగంలోకి తీసుకురాలేదన్నారు. రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను తరిమేశారని, కియా ప్రతినిధుల్ని బెదిరించారని, అమరరాజా కంపెనీపై నిందలేసి తెలంగాణకు తరిమేశారని, లులూ భూములు లాక్కున్నారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని, గూగుల్, ఆర్సెల్ మిట్టల్ లాంటి పెద్ద కంపెనీలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని స్పష్టం చేశారు. అయినా వైసీపీ నీచవిమర్శలు చేస్తోందని, ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారన్నారు. వారి బుద్ధి ఇకనైనా మారకపోతే, ఆ 11 సీట్లు కూడా రావని గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు.

# కమనీయం కోదండ రాముని కల్యాణం

**కందుకూరు, ఏప్రిల్4 (జాతీయ వార్త):** కందుకూరు పట్టణంలోనే పెద్ద బజారులో ఉన్న కోదండ రామాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. టీటీడీ వేదపండితులు శ్రీమాన్ గుడివర్తి అనంత





వెంకట దీక్షితులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అనిల్ స్వామి, పవన్ స్వామి ఉదయం మురారిశెట్టి స్వామి ఇంటి వద్ద శ్రీ సీతారాముల ఎదుర్కోల కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా ఎంతో వైభవంగా నిర్వహించారు. సేవా కాలం, పారాయణ, చతుహు స్థానా అర్చన, లక్ష్మి నరసింహ హవనము, రఘు పూర్ణాహుతి శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గుంటూరు అగ్రహారానికి చెందిన గోగంటి అప్పలాచార్యులు వారి వ్యాఖ్యానం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. వేలాది మంది భక్తులు స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం రథోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ రథోత్సవానికి మురారి శెట్టి వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, కోశాధికారి అప్పల మధు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కల్యాణం అనంతరం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు.

# పలుకూరు పాఠశాలలో ఘనంగా వార్షికోత్స వేడుకలు

**కందుకూరు, ఏప్రిల్4 (జాతీయ వార్త):** పలుకూరు మోడల్ ప్రైమరీ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మొదట పాఠశాలలో ఉన్న సరస్వతి విగ్రహానికి పూజ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కాకుల సుధాకరరావు మాట్లాడుతూ గత సంవత్సరం 33 మందితో ఒకటి, రెండు తరగతులు ఉన్నటువంటి ఈ పాఠశాల పాఠశాలల



పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ విద్యా సంవత్సరం ఒకటి నుండి ఐదు తరగతుల వరకు 90 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం లో విద్యను అభ్యసిస్తున్నామన్నారు. తరగతికి ఒక ఉపాధ్యాయుడు, బోధన అభ్యసన ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి స్మార్ట్ టీవీ, ప్రొజెక్టర్, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ సహాయంతో బోధించడం ద్వారా విద్యార్థులు సులువుగా నేర్చుకుంటున్నారని, గుణాత్మక విద్యను ఈ పాఠశాలలో అందిస్తున్నామని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిరంతర సమగ్ర మూల్యాంకనం చేయడం ద్వారా విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నామని తల్లిదండ్రులందరూ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి నాగ కుమార శర్మ మాట్లాడుతూ విశాలమైన తరగతి గదులు, అన్ని సౌకర్యాలతో కూడిన, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ పాఠశాల90 మంది విద్యార్థులతో కళకళలాడుతూ ఉందని, విలువలతో కూడిన బోధన ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే సాధ్యమని ఈ పాఠశాలలో ఉన్నటువంటి ఐదుగురు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ కష్టపడి విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నారని ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని విద్యాభివృద్ధికి తోడ్పడాలని తల్లిదండ్రులను కోరారు. మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాల పూర్వ విద్యార్థిగా , ఈ గ్రామ వాస్తవ్యుడిగా, అధికారిగా ఈ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం విద్య కోసం అనేక కార్యక్రమాలు రూపొందించిందని విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రతి విద్యార్థికి స్టూడెంట్ కిట్ ను అందించడం జరుగుతుందని, డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం ద్వారా సన్నబియ్యంతో కూడిన పోషకాహారం అందిస్తున్నారని, తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ప్రతి తల్లి ఖాతాలో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే 13000 జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరానికి రెండుసార్లు మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని, మనబడి మన భవిష్యత్తు ద్వారా పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. కష్టపడే మనస్తత్వం గల ఉపాధ్యాయులు ఈ పాఠశాలలో ఉన్నారని వారి సహకారంతో మీ బిడ్డల బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ షోకతుల్లా మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ స్కూల్ పలుకూరు పాఠశాల లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండడం ద్వారా గుణాత్మక విద్య అందుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు నెలకోసారి జరిగే తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని మీ బిడ్డల ప్రగతి తెలుసుకోవాలని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వేముల నరేష్ కోరారు. సందర్భంగా పాఠశాల ప్రగతి రిపోర్టును ఉపాధ్యాయుడు పివి రమేష్ చదివి వినిపించారు. వార్షికోత్సవ సందర్భంగా పాఠశాలకు సన్నబియము, వాటర్ గ్లాసులు బహుకరించిన సుశీల, వెంకటరమణమ్మ బ్రహ్మయ్య లను మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు. అనంతరం వివిధ తరగతుల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి. వివిధ తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులచే బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూమా శ్రీనివాసులు, గీత, గౌస్ ఉన్నిసా బేగం, దాతలు వేముల వెంకట్రావు, సింగమనేని బ్రహ్మయ్య, కూనం సుబ్బారెడ్డి, నూతలపాటి కొండయ్య, కోటయ్య గ్రామపెద్దలు యడ్లపల్లి నరసింహం, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి శ్రీనివాసరావు ,కిరణ్ విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు గ్రామస్తులు ,పాల్గొన్నారు.

## గుడ్లూరులో మోడల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం

**గుడ్లూరు, ఏప్రిల్4 (జాతీయ వార్త):** గుడ్లూరు గ్రామంలో ఉన్న మోడల్ ప్రైమరీ స్కూల్ (మెయిన్)లో శనివారం వార్షికోత్సవంను పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడ్లూరు ఎంఈఓలు ఎం.గోవర్ధన్, బి.హరిరామ్, కాంప్లెక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు, గుడ్లూరు ఎంపీటీసీ చెన్నారెడ్డి వరమ్మ, తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ రవణమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేకపోతుల రాఘవులు, రావూరి వేణు, పి.డి.సి.సి. చైర్మన్ ధామ వెంకటేశ్వర్లు, జనసేన మండలాధ్యక్షులు సన్నీ శెట్టి గిరిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుటుంబరావు, ఉపాధ్యాయులు జనిగర్ల శ్రీనివాసులు, ఇతర పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాలలో నిర్మాణ పనులను చేయిస్తున్న కాంట్రాక్టర్ పి. డి. సి. సి. చైర్మన్ దామా వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ రవణమ్మ ఇద్దరూ కలిసి పాఠశాలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546